# ★ ప్రయాణంలో ప్రమాదం ★

రచయిత: కా. సీతారామయ్య

సాయంత్రం 6 గంట లయింది. బొంబాయి మెయిలువచ్చి ప్లాటుఫారంమీద ఆగింది. అంతకుముందుగానే రెండవతరగతి సీటు రిజర్వు చేయించాను కనుక మరి ఆలసించకుండా నాపేరుఉన్న పెట్టెలోని వెళ్ళి కూర్చున్నా. నాకు బండిలో ఎక్కేవరకు నాన్నగారు ఇప్పట్లో బొంబాయి బి. యి. కోర్సుకి పంపుతారా, పంపరా అని అనుమానమే. ఎల్లాగైతేనేమి నాన్నగారిలో దేవుడు ప్రవేశించాడు.

స్టేషనువదిలింది బండి. పైబర్తులో సామాన్లు ఉంచి, దిగువబర్తులో బెడ్డింగ్ పరచాను. రైలు ప్రయాణం అంతగా అలవాటు లేకపోవటంవల్ల అతికష్టంపైన ఒకరాత్రి, ఒకపొగలూ గడిపా,

బండి రాత్రి 9 గంటలకల్లా నాగపూర్ స్టేషను చేరింది. వెంటనే హిందూకాటరింగుకు పోయి మీల్సు ఆర్డరుచేసి తిరిగి నాపెట్టెలోనే కూర్చున్నా. ఇంతలో "బేరరు" తెచ్చిన ప్లేటు తీసికొని త్వరలో కడుపుమంట చల్లార్చుకొని పళ్ళు చేరవేశా. నడిరాత్రి చీకటిగుండా నీటి తుంపరలతోసహా గాలి రివ్వున వేస్తోంది. బండి కెవ్వుమని కేక వేస్తూ అరణ్యాల్లోంచి పరుగెత్తుకు పోతోంది. నా ప్రక్కనున్న న్యూస్ పేపరు తీసి కాస్తా పేజీలు త్రిప్పడం ప్రారంభించా.

ఇంతలో నా "లిట్రన్" తలుపు తీసికొని ఒక యవ్వనంలోఉన్న స్త్రీ బయట పడింది. ఆమెనుచూడడంతోనే నాకు మతి పోయింది. చిన్నప్పుడు చెప్పుకున్నట్లు ఇదేదో కామినీ దెయ్యమేమోనని కాస్త జంకువేసింది. నన్నుచూచి చిరునవ్వుతో నాబర్తుపై ఒక మూలని కూర్చుంది. ఈ క్రియ నాలో, భయం, ఆశ్చర్యం, కోపం, అబలత్వం, అన్ని ఒక్కసారిగా రేకెత్తించింది. బండి నాపుదామని లేచా, కాని కాళ్ళువాటిక్రియ తప్పాయి. రాతిబొమ్మలా చతికిలబడ్డా నాబర్తుపై ఒకవారని.

చేతివాచి చూచుకున్నా. అప్పుడే ఒకగంట కాలం గడచింది. ఆ వ్యక్తిలో నాకేమి మార్పు కనపడలా.

పిశాచమైతే ఇంతవరకు నిశ్చలంగా కూర్చుంటుందా? కాదు, నేను నాగపూర్‌లో బండి దిగి హోటలుకు పోయినపుడు బండిలో ఎవరు లేకపోవడంచూచి దీనిలోకి వచ్చియుండ వచ్చును. కాని సంశయము మాత్రము పోలేదు. రూపానికి, వేషానికి పెద్దఇంటి స్త్రీలా ఉంది. ఆమె నాకంటె ధైర్యంగా కూర్చోటం, నాలో సిగ్గు, భయముని వెంటతెరిమింది. ఎల్లాగో ధైర్యము నవలంబించా.

"దాహము! దాహము! ఒంటరిస్త్రీని ఈ రాత్రిలో ఎచ్చటికి పోగలను" అని తనలో నాకు వినిపించేటట్లు ఇంగ్లీషులో ప్రార్థించడం చూచా, నా జగ్‌లో ఉన్న నీళ్ళన్నీ అయిపోవడంచేత ప్రక్కస్టేషనులోదిగి Ice Vendor దగ్గరనుండి సోడా తీసుకువచ్చా. అప్పట్లో ఆమె అవస్థ నాకెంతో జాలి కలిగించింది. సోడాతో నేను తలుపుతీసుకు లోన ప్రవేశించేటప్పుడు చూచిన దృశ్యము నాకు చాలా కష్టంగా తోచింది. నాకళ్ళని నేనే నమ్మలేక పోయ్యా. నాబర్తు అంతా ఆక్రమించి ఆమె

ఇళ్లన్నీ కేవలం
టి. టి. ఇంగువమయం
టి. టి.

సుఖంగా నిద్రిస్తోంది. ఏమిచేయడమని ఆలోచిస్తూ, బండి కదిలిపోవడంచేత, చేసేదిలేక బండిలో ఒక వారని ఆమెనడవడి చూస్తూ నిలచా.

“బ్రదర్, మీరు ప్రక్కన కూర్చోవచ్చును! మన మందరము ఏసుక్రీస్తు బిడ్డలము” అని ఇంగ్లీషులో గొణుగుతూండడము విన్నాను. కాని నేను జవాబు చెప్పలేదు. నాబుర్రలో ఒకవంద విమానాలు ఒక్కసారిగా పరుగెత్తినట్టుంటేది, ఆమె ధోరణివింటే. రెండుమూడు పర్యాయములు ఇంగ్లీషులోనే, కూర్చోమని ప్రార్థించింది. నేనుమాత్రము చెక్కుచెదరలా.

“తలనొప్పి! తలనొప్పి!! తీవ్రము” అని ఇంగ్లీషులోనే పెద్దపెట్టున ఆర్చుట ప్రారంభించింది. రైలుశబ్దములో, ఈ శబ్దము మిళితమై పైపెట్టెలోవాళ్ళకి నా అదృష్టంవల్ల వినిపించలా. ఏమి ప్రమాదం వస్తుందోఅని అలారం గొలుసు లాగి బండి ఆపడానికి త్వరపడ్డా. కాని “వద్ద” ని ఆమెనావైపు దీనంగాచూస్తూ తన తలని కాస్తా బలంగాఅదమమని ప్రార్థించింది.

కాస్త తడవు సంశయించా. ఆమెముఖంలో తీవ్రమైనబాధ చూచా. వెంటనే లేచి ప్రథమ చికిత్స (First Ai) ప్రారంభించా. ఆమె మృదువైన శరీరముపైకి నాచెయ్యి మెల్లగా నడచింది. నాశరీరముపై నాకు స్పృహలేదు. నఖ శిఖ పర్యంతము జెర్రెలు ప్రాకినట్లయింది. అల్లా ఎంతకాలం ఆమెకు పరిచర్యచేశానో నాకు తెలియలేదు. నా చేతివాచీ రెండుగంటలు కాలము చూపిస్తోంది. ఈలోగా మా యిద్దరికి చాలాదూరం సంభాషణ జరిగింది. ఆమెయందు నాకొక విధమైన ప్రేమ ఏర్పడింది. ఏదికోరితే అది ఇవ్వడానికికూడా త్యాగం నాలో మొలకెత్తింది.


# జమున మూలకామలాం

పుండ్లు, కోతలు, కాల్పులు, గజ్జి, మొదలయిన చర్మవ్యాధులను మాన్పుటలో అసమానమై, హిందూదేశ మంతటా ఖ్యాతిగాంచినది. అన్నిచోట్ల దొరుకును

పెద్దడబ్బీ రు. 0-12-0 చిన్న డబ్బీ రు. 0-2-6

తయారుచేయువారు:

ఏ. కె. కెమికల్ వర్కుస్, గుంతకల్ (ఇండియా)


“రావ్! నాకింకా దాహం తీరలా, నిన్ను తిరిగీ సోడా తెమ్మనడానికి నానోరు రావటంలా” అని దీనంగా, నాపేరు తెలిసినమీదట, ఆమె బ్రతిమాలింది.

ఆమె మాతృభాష ఏదో నాకు తెలియదు కాని నాతో మొదటినుండి ఇంగ్లీషే మాట్లాడుతూ రావడంవల్ల నేను, ఇంగ్లీషులోనే.

“ఇందిరా! తప్పక ఈ ప్రక్కస్టేషనులో బండిదిగి సోడా తెస్తా. నీకోసమని సర్వం త్యాగంచేస్తా” అని ముందుకాబోయే త్యాగాన్నికూడా పలికించడు దైవము.

“థాంక్యూ! రావ్ !!” అంది.

నేను తిరిగి బండి ఆగినవెంటనే సోడా తీసుకువచ్చా. ఆ చీకటిరాత్రిలో, కన్నతండ్రికై నా సేవచేయనివాడ్ని ఈ కొత్తమనిషికి ఎల్లాలొంగిపోయానా అని అనుకుంటూ పెట్టెలో ఎక్కా. ఏముంది! ఘోరము!! నాకట్టుగుడ్డలు తప్పించి పెట్టెలో నా, అన్నవస్తువులేదు. నా దిగువబర్తుపైనున్న కాగితంవయి పొకసార చూచా. ‘మీదికి చూడు’ అని వ్రాసిఉంది. వెంటనే తలపైకెత్తి చూచా. ఆ దీపం వెలుగులో దొంగలున్నారు జాగ్రత్త అని వ్రాత కనబడింది. నా నుదిటవ్రాతకు విచారించా. స్త్రీ సాహసానికి మెచ్చుకొన్నా.